ప్రేమ్‌చంద్ లేనిలోటు పూడ్చలేనిది: జూలూరు

హైదరాబాద్, అక్టోబర్ 19 (నమస్తే తెలంగాణ): కవిగా, విమర్శకుడిగా, పరిశోధకుడిగా జూపల్లి ప్రేమ్‌చంద్ లేని లోటు పూడ్చలేనిదని సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ అన్నారు. 'నారాయణ బాబు', 'దిగంబర' కవిత్వాలపై తన ఆప్తమిత్రుడు ప్రేమ్‌చంద్ పరిశోధనలు ప్రామాణికమని పేర్కొన్నారు. జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా అన్నింటినీ దాటుకొని ముందుకుసాగిన ధైర్యశీలి అని, అలాంటి వ్యక్తి మరణం తీరని లోటు అని పేర్కొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
ఆర్థిక (డి.సి.యం)శాఖ

పత్రికా అధికార వార్త

తేది: 20-10-2023

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆర్థిక శాఖ నోటిఫికేషన్ నం. 218 (ఎల్)/డి.సి.యం 111/2013 తేది: 14-11-2013 ప్రకారం జారీ అయిన 9.39% శాతం ఆంధ్రప్రదేశ్ యస్.డి.ఎల్ 2023ను తేది: 19-11-2023 వరకు అయిన వడ్డీతో 20-11-2023న తిరిగి చెల్లించడమవుతుందని సమాచారార్థం ప్రకటించడమయింది. (ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ తర్వాత తెలంగాణకు వర్తిస్తుంది) ఇకవేళ, ఏదైనా రాష్ట్ర ప్రభుత్వం, పైన పేర్కొన్న సదరు తేదీని నేగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంటు చట్టం 1881, క్రింద సెలవు దినంగా ప్రకటించిన పక్షంలో, రుణాన్ని ఆరోజుకు ముందు పనిరోజున, రాష్ట్రంలోని చెల్లింపు కార్యాలయాలు చెల్లిస్తాయి. **20-11-2023 తేది నుండి, ఆపైన రుణంపై ఎటువంటి వడ్డీ వుండదు.**

2. 2007, ప్రభుత్వ అన్యాక్రాంత హామీ పత్రచట్టం రక్షణ నిబంధనలలోని 24(2), 24(3) ఉప నిబంధన ప్రకారం, సబ్సిడరీ జనరల్ లెడ్జర్ లేదా కానిస్టిట్యూట్ సబ్సిడరీ జనరల్ లెడ్జర్ అకౌంట్ లేదా స్టాక్ సర్టిఫికేట్ రూపంలో ప్రభుత్వ సెక్యూరిటీని కలిగివున్న రిజిస్టర్డు హోల్డరుకు పరిపక్వ మొత్తాల చెల్లింపును అతని బ్యాంకు సంబంధ వివరాలను చేర్చుతూ పే ఆర్డరు ద్వారా లేదా ఎలక్ట్రానిక్ విధానం ద్వారా నిధులను అందుకొనే సదుపాయం కలిగివున్న ఏదేని బ్యాంక్‌లో అకౌంటు హోల్డరు ఖాతాకు జమ చేయడం ద్వారాగాని చేయాలి. సెక్యూరిటీలకు సంబంధించి చెల్లింపు చేసే కార్యం కోసం అట్టి ప్రభుత్వ సెక్యూరిటీల ఒరిజినల్ సబ్స్క్రైబర్ లేదా తరువాతి హోల్డర్లు ఆయా సందర్భాన్ని బట్టి వడ్డీ చెల్లింపు కోసం వారి బ్యాంకు ఖాతా వివరాల కోసం సంబంధించిన వారు ప్రాయించుకున్న/నమోదు చేసుకున్న బ్యాంకు లేదా ట్రెజరీ/సబ్ ట్రెజరీ లేదా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచి లేదా దాని అనుబంధ బ్యాంకులకు ఆయా సందర్భాన్ని బట్టి సమర్పించాలి.

3. ఏమైనప్పటికీ బ్యాంకు ఖాతా సంబంధ వివరాలు లేనప్పుడు ఎలక్ట్రానిక్ విధానం ద్వారా నిధులను తీసుకోవడం తప్పనిసరికానప్పుడు 9.39% శాతం ఆంధ్రప్రదేశ్ యస్.డి.ఎల్ 2023 హోల్డరకు గడువు తేదీన తిరిగి చెల్లింపును చేయడానికిగాను, వారి సెక్యూరిటీలను పబ్లిక్ ఋణ కార్యాలయంలో 20 రోజుల ముందుగా అందజేయాలి. సెక్యూరిటీల వెనుక వైపున ఈ క్రింది విధంగా వ్రాసి తిరిగి చెల్లింపు కోసం సెక్యూరిటీలను సమర్పించాలి.

'' ధ్రువపత్రాలపై రావలసిన అసలు మొత్తం అందింది''

4. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచి లేదా దానికి చెందిన ఏదైనా అనుబంధ బ్యాంకులు ట్రెజరీ పనిని నిర్వహించే చోట్ల, సెక్యూరిటీలు స్టాకు సర్టిఫికేట్ల రూపంలో వున్నట్లయితే, వాటిని సంబంధిత బ్యాంకు బ్రాంచిలో సమర్పించాలి. ట్రెజరీలో లేదా సబ్-ట్రెజరీలో కాదని ముఖ్యంగా గమనించాలి.

5. చెల్లింపు కోసం సెక్యూరిటీలను వ్రాయించుకున్న చోట కాకుండా ఇతర చోట్ల చెల్లింపు తీసుకోవాలని కోరుకునేవారు వాటి వెనుక వైపు వ్రాసి, రిజిస్టరు చేసిన, భీమా చేసిన పోస్టు ద్వారా సంబంధిత ప్రజారుణం కార్యాలయానికి వాటిని పంపించాలి. ప్రజారుణ కార్యాలయం ఏదైనా ట్రెజరీ/సబ్ ట్రెజరీ లేదా తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ట్రెజరీ పనిని నిర్వహించే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచి లేదా దాని అనుబంధ బ్యాంకులలో చెల్లించదగే డ్రాప్తును జారీ చేయడం ద్వారా చెల్లింపులు చేస్తుంది.

సం/- కె. రామకృష్ణా రావు,
ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి,
ఆర్థిక శాఖ

DIPR RO. No.2088-DP/CL/Advt/1/2023-24, Dt: 19/10/2023

భారత ప్రభుత్వం
ఆర్కియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా,
హైదరాబాద్ సర్కిల్, హైదరాబాద్

O/o సూపరింటెండింగ్ ఆర్కియోలజిస్ట్, ఆర్కియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, హైదరాబాద్ సర్కిల్, కేంద్రీయ సదన్, 2వ బ్లాక్, 3వ అంతస్తు, సుల్తాన్ బజార్, కోఠి, హైదరాబాద్-500001(T.S)
ఫోన్ నం:040-24658124, 040-24651012

ఇ-టెండర్లు కోరుతూ ప్రకటన

దిగువ పనుల కొరకు CPWD/రాష్ట్ర ప్రభుత్వ PWD/రైల్వేస్/MES/ASIతో నమోదైన కంపెనీ/సంస్థ/ఏజెన్సీ/కాంట్రాక్టర్ నుండి సూపరింటెండింగ్ ఆర్కియోలజిస్ట్, ఆర్కియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, హైదరాబాద్ సర్కిల్, హైదరాబాద్ వారు భారత రాష్ట్రపతి తరపున ఆన్‌లైన్ విధానం లో **''ఓపెన్ ఇ-టెండర్లు''** కోరుతున్నారు.

క్ర. సం.	పని పేరు	అంచనా మొత్తం	బయానా మొత్తం	బిడ్ దాఖలుకు చివరి తేది
1	MW(SR) గోల్కొండ కోటలో కింగ్స్‌వే మెట్లు మరియు కింగ్స్‌వే మెట్లకు ప్రక్కన కోటగోడ పార్టన్‌ మరమ్మతులు మరియు బలోపేతం చేయు పనులు -పని నిర్వహణ. టెండరు Id :2023_ASI_775402_1	రూ. 49,11,033/-	రూ. 1,22,776/-	30.10.2023 15:00 గం.
2	MW(SR) గోల్కొండ కోటలో జగదాంబికా దేవాలయం ఎదురుగా బుర్జ్‌కు మరియు అనుకుని ఉన్న కట్టడాల పునరుద్ధరణ మరియు బలోపేతం చేయు పనులు -పని నిర్వహణ. టెండరు Id : 2023_ASI_775437_1	రూ. 44,12,231/-	రూ. 1,10,306/-	30.10.2023 15:00 గం.
3	MW(SR) ఆలంపూర్ వద్ద దేవాలయాల గ్రూప్ కన్జర్వేషన్ (బాలబ్రహ్మ దేవాలయంకు స్ట్రక్చరల్ మరమ్మతులు) - పని నిర్వహణ టెండరు Id : 2023_ASI_775333_1	రూ. 41,59,107/-	రూ. 1,03,926/-	31.10.2023 15:00 గం.
4	MW ఆలంపూర్, నవబ్రహ్మ దేవాలయాల గ్రూపులకు వార్షిక మరమ్మతులు మరియు నిర్వహణ - పని నిర్వహణ. టెండరు Id : 2023_ASI_775674_1	రూ. 3,05,413/-	రూ. 7,635/-	31.10.2023 15:00 గం.
5	MW(SR) గోల్కొండ కోట, హైదరాబాద్ యొక్క బలాహిస్సార్ ఆవరణలో CCTV నిఘా ఏర్పాటు చేయుట -2022-23- పని నిర్వహణ టెండరు Id : 2023_ASI_775604_1	రూ. 44,03,960/-	రూ. 1,10,099/-	31.10.2023 15:00 గం.
6	MW(C) ఆలంపూర్ వద్ద దేవాలయాల గ్రూప్ (వీరబ్రహ్మ మరియు విశ్వబ్రహ్మ దేవాలయాల పునరుద్ధరణ పనులు) - పని నిర్వహణ టెండరు Id : 2023_ASI_775632_1	రూ. 36,22,643/-	రూ. 90,566/-	31.10.2023 15:00 గం.
7	MW(C) దేవాలయాల గ్రూప్‌కు (కుడవలి సంగమేశ్వర టెంపుల్, ఆలంపూర్ చుట్టూ పర్యావరణ అభివృద్ధి) - 2023-24- పని నిర్వహణ. టెండరు Id : 2023_ASI_775684_1	రూ. 48,79,539/-	రూ. 1,16,988/-	31.10.2023 15:00 గం.
8	MW(C) హైదరాబాద్, చార్మినార్ దక్షిణం వైపున బయట ఉపరితలానికి కన్జర్వేషన్ - పని నిర్వహణ. టెండరు Id : 2023_ASI_775830_1	రూ. 33,62,695/-	రూ. 84,067/-	01.11.2023 11:00 గం.
9	MW (SR) హైదరాబాద్, గోల్కొండ కోట యొక్క కటోరా హౌస్ కూలిన గోడ పునరుద్ధరణ - 2020-21- పని నిర్వహణ టెండరు Id : 2023_ASI_777227_1	రూ. 47,84,194/-	రూ. 1,19,605/-	09.11.2023 11:00 గం.

టెండర్ యొక్క మరింత సమాచారం/సవివరమైన సమాచారం కొరకు https://eprocure.gov.in /eprocure/app మరియు www.asi.nic.inను దర్శించండి. పై ప్రకటనకు ఏదేని సవరణ/అనుబంధం జారీ చేయబడినచో అది https://eprocure.gov.in/eprocure/appలో మాత్రమే ప్రచురించబడును.

సం/- సూపరింటెండింగ్ ఆర్కియోలజిస్ట్, ASI, హైదరాబాద్ సర్కిల్

సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా
సదరన్ రీజినల్ ఆఫీస్ (SRO)
7వ అంతస్తు, ఓవర్సీస్ టవర్స్, 756-L, అన్నాసాలై, చెన్నై- 600002, తమిళనాడు
టెలి. బోర్డ్: +91-44-28880222/28526686

అన్‌ట్రేసబుల్ డిఫాల్టర్స్ వివరాల ప్రచురణ

ఆదాయ పన్ను చట్టం, 1961లోని సెక్షన్ 222తో చదువబడే సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా యాక్ట్, 1992లోని సెక్షన్ 28A క్రింద రికవరీ ఆఫీసర్, SEBI ద్వారా దిగువ డిఫాల్టర్ (లు)లకు రికవరీ సర్టిఫికెట్‌లు జారీ చేయబడినవి. అయితే, దిగువ టేబుల్‌లో తెలిపిన విధంగా డిఫాల్టర్ (లు) చివరిగా తెలిసిన వారి చిరునామాకు నోటీసు (లు) ఆఫ్ డిమాండ్ అందజేయబడలేదు.

క్ర సం.	డిఫాల్టర్ (లు) పేరు	PAN	డిఫాల్టర్ (లు) యొక్క చివరిగా తెలిసిన చిరునామా	రికవరీ సర్టిఫికెట్ నంబరు(లు)	నోటీస్ ఆఫ్ డిమాండ్ తేది
1	అంకిత్ గోయల్	AUQPG5385A	చిరునామా -1: తండ్రి పవన్ కుమార్ గోయల్, నం.110, 1వ అంతస్తు, సాయి చేత్న అపార్ట్‌మెంట్, న్యానప్పనహళ్ళి, బెంగళూరు-560068 చిరునామా -2: గోవింద్‌నగర్, కోట్‌ద్వారా, పౌన్ గర్వాల్, ఉత్తరాఖండ్-246149	5228	28-07-2022
2	ప్రాఫిట్స్‌ఎయిమ్ మరియు దాని యజమాని శ్రీ సయ్యద్ అయాజ్	ARYPP5030A	638, 7వ మెయిన్, 9వ క్రాస్, కావేరి నగర్, BSK 2వ స్టేజ్, బెంగళూరు-560070	5720	23-09-2022
3	జగదీష్ చంద్ర శర్మ	ACRPS1940E	B-2, 291, శోభ ఐవరీ, నం.7/1, St. జాన్స్ రోడ్, బెంగళూరు-560042	6376	05-04-2023
4	శ్రీ R.N. శంకర్ ప్రసాద్	ANGPP6735Q	782, గ్రౌండ్ ఫ్లోర్, 7వ మెయిన్ శ్రీనగర్, బెంగళూరు-560050	6600	25-05-2023

పై పేరుగల డిఫాల్టర్ (లు) 01-11-2023 లోగా పైన తెలిపిన చిరునామాకు లెటర్ పంపుట ద్వారా లేదా surajmohanm@sebi.gov.inకు ఇమెయిల్ పంపుటద్వారా రికవరీ ఆఫీసర్‌ను సంప్రదించవలసిందిగా సూచించడమైనది. పైన తెలిపిన డిఫాల్టర్(లు) యొక్క ఆచూకీ ఎవరైనా వ్యక్తికి తెలిస్తే 01-11-2023లోగా పైన తెలిపిన చిరునామాకు లెటర్ పంపుట ద్వారా లేదా surajmohanm@sebi.gov.inకు ఇమెయిల్ పంపుటద్వారా సదరు వివరాలు రికవరీ ఆఫీసర్‌కు అందించుట ద్వారా తెలుపవచ్చు.

తేది: 17-10-2023
ప్రదేశం: చెన్నై
సూరజ్ మోహన్. M.
(రికవరీ ఆఫీసర్)

cbc 15204/11/0194/2324

ఏసీబీ వలలో అవినీతి జలగలు

- **ఇంటి నిర్మాణ అనుమతికి 1.50 లక్షలు డిమాండ్**
- **నగదు తీసుకుంటూ పట్టుబడ్డ టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్, బౌట్‌సోర్సింగ్ సిబ్బంది**

నగదుతో పట్టుబడ్డ టౌన్‌ప్లానింగ్ సెక్షన్ రైటర్ (బౌట్‌సోర్సింగ్) లక్ష్మణ్‌యాదవ్, టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్ ఉమాదేవి

ఎల్బీనగర్, అక్టోబర్ 19: టౌన్ ప్లానింగ్ విభాగంలో పనిచేస్తున్న అవినీతి అధికారి, సిబ్బంది ఒకరు ఏసీబీ వలకు చిక్కారు. ఓ భవన నిర్మాణ అనుమతుల కోసం రూ.1.50 లక్షలు డిమాండ్ చేసి, నగదు తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. బాలాపూర్ మండలం గుర్రంగూడ గ్రామానికి చెందిన జక్కిడి సుధాకర్‌రెడ్డి బీఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లో నూతన ఇంటి నిర్మాణ అనుమతుల కోసం టౌన్‌ప్లానింగ్ అధికారులను సంప్రదించారు. దానికోసం రూ.1.50 లక్షలు లంచం ఇవ్వాలంటూ వారు డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశారు. వారి సూచన మేరకు సుధాకర్‌రెడ్డి టౌన్ ప్లానింగ్ సెక్షన్ రైటర్ లక్ష్మణ్‌యాదవ్‌కు నగదు ఇవ్వగా ఏసీబీ డీఎస్పీ మాజిద్ అలీ ఆధ్వర్యంలో దాడులు చేసి పట్టుకున్నారు. ఈ మేరకు టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ ఉమాదేవి, లక్ష్మణ్‌యాదవ్‌ను అరెస్టు చేసి, ఏసీబీ కోర్టులో హాజరుపర్చారు.

రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిన
పరిశ్రమల శాఖ జీఎం

15 వేలు లంచంతో పట్టుబడ్డ అధికారి

ఏసీబీకి చిక్కిన గంగాధర శ్రీనివాస్

జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 19(నమస్తే తెలంగాణ): లంచం తీసుకుంటూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ గురువారం ఏసీబీ అధికారులకు చిక్కాడు. ఏసీబీ డీఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం.. ములుగు జిల్లా మల్లంపల్లి శ్రీనగర్‌కు చెందిన గుగులోత్ లచ్చిరాం ఏడాది క్రితం పరిశ్రమల శాఖ ద్వారా రూ.53 లక్షలతో అశోక్ లేల్యాండ్ వాహనం తీసుకున్నాడు. సబ్సిడీ కోసం పరిశ్రమల శాఖ కార్యాలయ జనరల్ మేనేజర్‌కు దరఖాస్తు చేసుకున్నారు. ఆ శాఖ డీఎం రూ.50 వేలు లంచం డిమాండ్ చేయగా, సదరు మొత్తాన్ని అందజేశారు. అనంతరం మరో రూ.60 వేలు కావాలని డిమాండ్ చేశాడు. భూపాలపల్లిలోని పరిశ్రమల శాఖ కార్యాలయంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్, ములుగు ఇన్‌చార్జి గంగాధర శ్రీనివాస్ గురువారం లచ్చిరాం నుంచి రూ.15 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. శ్రీనివాస్‌ను హైదరాబాద్‌లోని ఏసీబీ కోర్టులో హాజరుపరుస్తామని ఏసీబీ డీఎస్పీ తెలిపారు.

నిజామాబాద్‌లో డీఈఐఈ పట్టివేత

కారు అద్దె చెల్లించేందుకు 9 వేల లంచం డిమాండ్

నిజామాబాద్ క్రైం, అక్టోబర్ 19 : తాను తిరుగుతున్న కారు అద్దె బిల్లు మంజూరు చేసేందుకు జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ కార్యాలయంలో పని చేస్తున్న డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజినీర్ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు దొరికారు. నిజామాబాద్‌కు చెందిన కోనేటి విజయ్ కుమార్ తన కారును డీపీఆర్వో కార్యాలయానికి అద్దెకు ఇచ్చారు. ఈ కారును డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజినీర్ సీ వేణి ప్రసన్న వినియోగిస్తున్నారు. అందుకు ప్రతి నెలా రూ.33 వేల అద్దె చెల్లించేందుకు ఒప్పందం కుదిరింది. మూడు నెలలుగా బిల్లు రావడం లేదు. తనకు రావాల్సిన రూ.99 వేలు మంజూరు అయ్యేలా చూడాలని విజయ్‌కుమార్.. వేణి ప్రసన్నను కోరారు. ఇందుకోసం లంచం డిమాండ్ చేసింది. వేణి ప్రసన్న గురువారం తన కార్యాలయంలో విజయ్‌కుమార్ నుంచి రూ.9 వేలు లంచం తీసుకుంటుండగా ఇన్‌చార్జి డీఎస్పీ ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. సదరు అధికారిపై కేసు నమోదు చేసి, కరీంనగర్ ఏసీబీ కోర్టులో హాజరుపర్చనున్నట్టు ఏసీబీ డీఎస్పీ తెలిపారు.

నేటి నుంచి టీఎస్ సెట్ హాల్‌టికెట్లు

హైదరాబాద్, అక్టోబర్ 19 (నమస్తే తెలంగాణ): తెలంగాణ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టీఎస్‌సెట్) హాల్‌టికెట్లు శుక్రవారం నుంచి www.telanganaset.org వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నట్టు కన్వీనర్ డీ రవీందర్ తెలిపారు. అభ్యర్థులు చివరి నిమిషం వరకు వేచిచూడకుండా, ముందుగానే హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్లు, డిగ్రీ కాలేజీ లెక్చరర్ల ఉద్యోగాల భర్తీకి ఈ నెల 28, 29, 30 తేదీల్లో సెట్ నిర్వహించనున్నారు. ఆదిలాబాద్, నిజామాబాద్, విజయవాడ, హైదరాబాద్, వరంగల్, కర్నూల్, కరీంనగర్, తిరుపతి, మహబూబ్‌నగర్, మెదక్, వైజాగ్, నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల్లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు వివరించారు.

విజయవంతమైన 3వ వారం

ఏషియన్ లక్ష్మికళ - మూసాపేట్ 2.30,9.30

PVR ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 5.45PM
PVR పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.45PM
PVR ఇనార్బిట్‌మాల్ - 4.45PM
PVR ఫోరంమాల్ - కూకట్‌పల్లి 1.40PM
PVR గలేరియా - పంజాగుట్ట 4.45PM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 1.10PM
PVR మూసారంబాగ్ 4.45PM
PVR ప్రెస్టేవ్ ప్లైమ్ - గచ్చిబౌలి 1.10PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 4.50PM
PVR ATRIUM - గచ్చిబౌలి 4.20PM
PVR ఎస్2 - మల్లాపూర్ 1.10PM
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 4.20PM
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 4.30PM
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 1.20PM
INOX పత్వనెక్లిస్ - కవాడిగూడ 1.40PM
INOX అశోక - వై.జంక్షన్ 4.20PM
CINEPOLIS పీవీ ప్వేర్ - ఉప్పల్ 4.40PM
లులు - కూకట్‌పల్లి 1.05PM
మంత్రామల్ - అత్తాపూర్ 4.15PM
DSL ఎ/సి - ఉప్పల్ 1.05PM
ఎఎంబి - గచ్చిబౌలి 1.30PM
ఎఎఎ -అమీర్‌పేట్ 1.30PM
విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 2.15PM
వీపోల - సికింద్రాబాద్ 11.00AM

జెమిని కాంప్లెక్స్ - వరంగల్, తిరుమల - కరీంనగర్, కెపియస్ అదిత్య - ఖమ్మం, న్యూఅశోక - గోదావరిఖని, పివిఎన్ పినీమ్యాక్స్ - నల్గొండ, ఎవిడి తిరుమల - మహబూబ్‌నగర్,

ఎంబీపీ, ఎంసీపీ కోర్సుల్లో 27,075 సీట్ల భర్తీ

హైదరాబాద్, అక్టోబర్ 19 (నమస్తే తెలంగాణ): టీఎస్ ఐసెట్ ప్రత్యేక విడత కౌన్సెలింగ్ ద్వారా ఎంబీపీ, ఎంసీపీ కోర్సుల్లో ప్రవేశాలకు 27,075 సీట్లను భర్తీ చేశారు. ఎంబీపీలో 22,679 సీట్లు, ఎంసీపీలో 4,396 సీట్లు నిండాయి. రాష్ట్రంలో మొత్తం 32,299 సీట్లుండగా, ఇంకా 5,224 సీట్లు మిగిలాయి. ఈ నెల 20 నుంచి 29 వరకు https://tsicet.nic.in ద్వారా ట్యూషన్ ఫీజు చెల్లింపు, కాలేజీల్లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయొచ్చు. సీట్లు పొందిన విద్యార్థులు ఈ నెల 30, 31న ఆయా కాలేజీల్లో ప్రత్యక్షంగా రిపోర్టింగ్ చేయాలి.

జేఎన్టీయూ బీబీఏ కోర్సుకు ఫుల్ డిమాండ్

డ్యూయల్ డిగ్రీ అవకాశంతో విద్యార్థుల ఆసక్తి

హైదరాబాద్ సిటీబ్యూరో, అక్టోబర్ 19 (నమస్తే తెలంగాణ) : జేఎన్టీయూలో నూతన బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (బీబీఏ) కోర్సుకు ఫుల్ డిమాండ్ నెలకొన్నది. ఒక విద్యార్థి ఒకే విద్యాసంవత్సరంలో డ్యూయల్ డిగ్రీ చేసేందుకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) నిర్ణయించింది. ఈ మేరకు వర్సిటీ కొత్తగా మూడేండ్ల బీబీఏ కోర్సును ప్రవేశపెట్టింది. బీటెక్ సెకండియర్ చదువుతున్న విద్యార్థులు డ్యూయల్ డిగ్రీగా బీబీఏ కోర్సును ఎంపిక చేసుకొనేలా అవకాశం ఇచ్చింది. బీటెక్‌తోపాటు బీబీఏ పూర్తి చేయడం వల్ల సాఫ్ట్‌వేర్, వ్యాపారం, మార్కెట్ రంగాలతోపాటు ఇతర దేశాలలో కూడా ఉద్యోగాలు పొందవచ్చని వర్సిటీ అధికారులు చెప్తున్నారు.

ముందుకొస్తున్న ప్రైవేటు యాజమాన్యాలు

బీబీఏ డిగ్రీ కోర్సుకు డిమాండ్ పెరిగినందున జేఎన్టీయూ అనుబంధ కాలేజీలు కూడా ఈ కోర్సు పట్ల ఆసక్తి చూపుతున్నాయి. వర్సిటీ అనుమతితో ఎంబీఏతోపాటు బీబీఏను కూడా ప్రవేశ పెట్టాలని ఆయా కాలేజీల యాజమాన్యాలు భావిస్తున్నాయి. దీంతో వచ్చే విద్యాసంవత్సరం నుంచి అనుబంధ కాలేజీలలో కూడా ఈ కోర్సును ప్రవేశ పెట్టడానికి అనుమతులు మంజూరు చేసే అవకాశాలను అధికారులు పరిశీలిస్తున్నారు.

కానిస్టేబుల్ అభ్యర్థులకు
మెడికల్ టెస్ట్‌లు ఆపండి

కమిషనర్లు, ఎస్పీలకు టీఎస్ఎల్‌పీఆర్బీ ఆదేశం

హైదరాబాద్, అక్టోబర్ 19 (నమస్తే తెలంగాణ): కానిస్టేబుల్ అభ్యర్థులకు మెడికల్ టెస్టులు నిర్వహించొద్దని తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ నియామక మండలి (టీఎస్ఎల్‌పీఆర్బీ) గురువారం జిల్లా ఎస్పీలు, కమిషనర్లను ఆదేశించింది. తదుపరి ఉత్తర్వులు వచ్చేంతవరకు నియామక ప్రక్రియ చేపట్టవద్దని సూచించింది. ప్రశ్నపత్రంలో కొన్ని ప్రశ్నలు తప్పుగా రావడంతో 4 మార్కులు కలపాలని హైకోర్టు ఇటీవల ఆదేశించిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకొన్నట్టు వెల్లడించింది. అయితే, టెక్నికల్‌గా సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పు కాపీలు టీఎస్ఎల్‌పీఆర్బీకి సకాలంలో అందక పోవడంతో వారు యథావిధిగా నియామక ప్రక్రియను చేపట్టారు. దీనిపై కొందరు పిటిషనర్లు మరోసారి హైకోర్టును ఆశ్రయించారు. దీంతో మెడికల్ టెస్టులు నిలిపివేయాలని కోర్టు ఆదేశించింది.

చైనా వద్ద 500 అణు బాంబులు: అమెరికా

వాషింగ్టన్ : చైనా వద్ద 500కు పైగా అణు బాంబులు ఉన్నాయి. కొత్తగా ఇంటర్ కాంటినెంటల్ బాలిస్టిక్ మిస్సైల్స్‌ను కూడా అభివృద్ధిపరుస్తున్నది. రానున్న దశాబ్దంలో తన అణు సామర్థ్య దళాలను మరింత వేగంగా ఆధునికీకరించి, విస్తరించబోతున్నది. చైనా గురించి అమెరికన్ కాంగ్రెస్‌కు పెంటగాన్ సమర్పించిన నివేదికలో ఈ వివరాలు ఉన్నాయి.

రాజీనామా చేయక పోతే హతమారుస్తాం

అమెరికా సిక్కు మేయర్‌కు బెదిరింపులు

న్యూజెర్సీ, అక్టోబర్ 19: అమెరికాలోని న్యూజెర్సీ హోబోకెన్‌లో భారత సంతతి సిక్కు మేయర్ రవి భల్లాను చంపేస్తామంటూ కొందరు బెదిరిస్తున్నారు. ఈ మేరకు ఆయన యూఎస్ మీడియాతో మాట్లాడుతూ తనను, తన కుటుంబాన్ని చంపేస్తామంటూ తరచూ కొందరు బెదిరిస్తున్నారని వాపోయారు. తన పదవికి వెంటనే రాజీనామా చేయాలంటూ ఏడాది నుంచి ఈబెదిరింపు లేఖలు వస్తున్నాయని తెలిపారు. దీనికి సంబంధించి ఒక వ్యక్తిని పట్టుకున్నారని, అసలు సూత్రధారి ఎవరో వెల్లడి కాలేదన్నారు.

BADASS BLOCKBUSTER
విజయ దశమి శుభాకాంక్షలతో... నేడే చూడండి

దేవి 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.30,6.00,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

పంధ్య 70 - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 8.00,11.00,2.00,6.00,9.00
SVC శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 8.15AM
SVC శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 7.30AM
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 8.00AM
SVC పంగీత - ఆర్.సి.పురం 8.00AM

PVR ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 11.15,2.15,5.30,8.30,11.30
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 9.10,12.35,4.00,7.25,10.50
PVR పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 9.00,12.25,3.50,7.15,10.40 తమిళ్: 9.10,7.35PM
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 8.40,9.10,12.35,4.00,7.05,7.25,10.30,10.50 తమిళ్: 3.40PM
PVR ఫోరంమాల్ - కూకట్‌పల్లి 8.40,9.10,12.05,12.35,3.30,4.00,6.55,7.25,10.20,10.50 తమిళ్: 9.00,11.00PM
PVR గలేరియా - పంజాగుట్ట 8.50 9.20,12.45,4.10,7.15,7.35,10.40,11.00, తమిళ్: 3.50PM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 8.40,9.10,12.05,3.30,6.55,7.25,10.20 తమిళ్: 10.50PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 8.40,9.10,12.35,4.00,7.05,7.25,10.30,10.50 తమిళ్: 3.40PM
PVR ప్రెస్టేవ్ ప్లైమ్ - గచ్చిబౌలి 9.00 12.25,3.50,7.15,10.40తమిళ్: 11.00
PVR ఐకాన్ - హైటెక్ సిటి 9.30,12.55 4.20,7.45,11.10 తమిళ్: 9.00,7.40
PVR ATRIUM-గచ్చిబౌలి 9.00 12.25,3.50,7.15,10.40 తమిళ్: 9.10,7.10PM
PVR ఎస్2 - మల్లాపూర్ 9.00 12.25,3.50,7.15,10.40తమిళ్: 11.00
మంజీర - కూకట్‌పల్లి 10.00 1.10,4.30,7.50,11.10 తమిళ్: 9.30,7.20
CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి 9.40,1.00,4.15,7.40,11.00 తమిళ్: 9.30,12.30,3.50,7.10,10.30
డి.ఎస్.ఎల్ - ఉప్పల్ 9.30,10.05 1.10,4.10,4.30,7.35,7.50,11.10 తమిళ్: